# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 120 గుంటూరు, శనివారం 10- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో


- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# రైతుకు భరోసా



**ఇంటర్నెట్ డెస్క్:** నూతన సంవత్సరం వేళ లక్షల మంది రైతులు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 22వ విడత నిధుల విడుదల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి అందే రూ.2,000లు రైతు కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంటాయి. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద అర్హత కలిగిన రైతులకు ప్రతి ఏడాది రూ.6,000 ఇస్తారు. ఈ మొత్తాన్ని మూడు వాయిదాలుగా రైతుల ఖాతాలో నేరుగా బ్యాంకులు జమ చేస్తారు. ఇప్పటివరకూ 21 వాయిదాలు విడుదల చేసింది కేంద్రం. లక్షల మంది రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. ఈ క్రమంలోనే 22వ విడత కోసం ఎదురు చూస్తున్నారు అన్నదాతలు. మీడియా నివేదికల ప్రకారం.. పీఎం కిసాన్ యొక్క 22వ విడత ఫిబ్రవరి 2026లో విడుదల కావచ్చు. కాకపోతే ఈ విషయం గురించి అఫిషియల్ గా ఎలాంటి ప్రకటనా రాలేదు. సాధారణంగా ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే 'బడ్జెట్ట ముందే నిధులు విడుదల చేస్తుంటారు. ఈసారి, కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో పలు కీలక మార్పులు చేశారు. ఇకపై ఈ-కేవైసీ మాత్రమే సరిపోదని ప్రభుత్వం స్పష్టంగా సూచించింది. ఐడీ లేని రైతులకు వాయిదాలను నిలిపి వేయొచ్చు. సరైన రైతులకు మాత్రమే చేరేలా ఈ పథకం ముఖ్య లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది.

ఈ-కేవైసీ ఎప్పటికైనా అవసరం.. రైతుల ఈ పథకానికి సంబంధించిన వెబ్‌సైట్ లోని ఓటీపీని ఉపయోగించి ఈ-కేవైసీ పూర్తి చేయవచ్చు. అలాగే బయోమెట్రిక్ కేవైసీ సమీపంలోని సీఎస్‌సీ కేంద్రంలో అందుబాటులో ఉంటుంది. ఒక్కోసారి ఈ-కేవైసీ కాకుండా ఇతర కారణాల వల్లా వాయిదాలు నిలిచిపోవొచ్చు. ఆధార్, బ్యాంక్ ఖాతా సమాచార లోపం, ఐఎఫ్ఎస్‌సీలో మార్పు, కేవైసీలో భూమి రికార్డు సమస్యలు వంటి కారణాల వల్ల కూడా ఖాతాలో నగదు పడకపోవచ్చు. దీంతో రైతులు ఈ-కేవైసీ పూర్తి చేయడం, ఐడీ పొందండి, బ్యాంక్, భూమి వివరాలు సరిగ్గా ధ్రువీకరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.




## ప్రభుత్వాల కొనసాగింపుతోనే రాష్ట్రాభివృద్ధి..

**అమరావతి, జనవరి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 'ఏపీలో గత ప్రభుత్వం పీపీఏలను రద్దు చేయడంతో చాలా కంపెనీలు భయపడి వెళ్లిపోయాయి, అభివృద్ధికి ప్ర భుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యం. ప్రజలు ఈ విషయంలో చైతన్యవంతులు కావాలి' అని రాష్ట్ర ఐ టీ, విద్యాశాఖల మంత్రి లోకేశ్ అన్నారు. శుక్రవారం మహారాష్ట్ర పుణేలోని 'గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్' సంస్థ నిర్వహించిన పబ్లిక్ పాలసీ ఫెస్టివల్‌లో ఆయన ప్రసంగించారు. ఏపీలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పరిశ్రమల గ్రౌండింగ్‌కు సంబంధించి రెండేళ్లలో పురోగతి చూపిస్తామన్నారు. ఆ తర్వాత వచ్చే పరిశ్రమలు గ్రౌండయ్యేసరికి మరో రెండేళ్లు పడతాయని తెలిపారు. 1995, 99ల్లో వరుసగా రెండుసార్లు చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టడం వల్ల హైటెక్ సిటీ, మైక్రోసాఫ్ట్, ఐఎ?అబశ్రీశ్రీసబీ వంటి ఎన్నో సంస్థ లు ఏర్పాటై నేడు లక్షలాది మంది యువతకు ఉపా ధి

2లో

## ఏపీ టెట్ ఫలితాలు విడుదల



**అమరావతి, జనవరి 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఏపీ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ రిజల్ట్స్‌ను ఈ రోజు(శుక్రవారం) సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా ద్వారా టెట్ ఫలితాలను వెల్లడిం చారు. అభ్యర్థులు తమ మార్క్స్‌మెమో, ఫలితా లను www.tet2dsc.apcfss.in వెబ్‌సైట్‌లో పొంద వచ్చని మంత్రి లోకేశ్ తెలిపారు. గతేడాది డిసెంబర్ 10 నుంచి 21 వరకు జరిగిన టెట్ పరీక్షలకు వ్నొత్తం 2,48,427 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 47.82 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు.

## నా మాటలు మెత్తగానే ఉంటాయి..


### చేతలు మాత్రం గట్టిగా.. ఏరిపారేస్తా.. పవన్ కళ్యాణ్

**జనవరి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. సొంతనియోజకవర్గం పిఠాపురంలో జరుగుతున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలకు పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్.. పిఠాపురంలో కాకి ఈక రాలినా కూడా పెద్ద వార్త అవుతోందని.. దానిని వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. తాటాకు చప్పుడు కూడా వైరల్ చేస్తున్నారని.. పిఠాపురం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఏ నాయకుడి నియోజకవర్గంలోనూ పిఠాపురంలో మాదిరిగా జరగడం లేదని.. ప్రజలు ఈ విషయాలను గమనించాలని పవన్ కళ్యాణ్ కోరారు. సంక్రాంతి ఉత్సవాలకుపిఠాపురం చిరునామాగా మారాలనిపవన్ కళ్యాణ్ ఆకాంక్షంచారు. సంక్రాంతి పండుగకు తెలంగాణవారిని ఆహ్వానించాలని.. గోదారి ఆతిథ్యన్ని రుచిచూపించాలన్నారు. శ్రీపాధ వల్లభుడు వెలసిన నేల నుంచి తాను పోటీచేయడం.. అంతా భగవత్ సంకల్పంగా పవన్ కళ్యాణ్ అన్నారు.ఎమ్మెల్యేగా ఏడాది కాలంలోనే పిఠాపురం అభివృద్ధికి రూ.308 కోట్లు కేటాయించిన విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఈ పనులను మార్చి నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. అధికారంలో ఉన్నా లేకపోయినా పిఠాపురం అభివృద్ధికి ఆఖరి శ్వాస వరకూ పనిచేస్తానని పవన్ కళ్యాణ్ అన్నారు. మరోవైపు పిఠాపురం పర్యటనలో వైసీపీపై పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేందుకు ప్రయత్నిస్తోందని.. ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ వారిలో మార్పులు రాలేదని పవన్ కళ్యాణ్ అన్నారు. వారి కుట్రల్లో చిక్కుకోవద్దని ప్రజలకు సూచించారు. మరోవైపు పిఠాపురంలో ఓ స్కూల్‌లో ఇద్దరు పిల్లలు కొట్టుకున్న ఘటనను



2లో

## 28 నుంచి బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ



**న్యూఢిల్లీ: జనవరి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తేదీలు ఫిక్స్ అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన తేదీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఆ వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో శుక్రవారం నాడు తెలియజేశారు. ఆ ప్రకారం జనవరి 28 నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకూ జరుగుతాయి. బడ్జెట్ సమావేశాలను రెండు విడతలుగా నిర్వహించనున్నారు. మొదట విడత ఫిబ్రవరి 13 వరకూ జరుగుతుంది. అనంతరం పార్లమెంటు వాయిదా పడుతుంది. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 9న ప్రారంభమైన ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి.పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తొలిరోజైన జనవరి 28న ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థిక సర్వే ప్రవేశపెడతారు. ఫిబ్రవరి 2న కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక

2లో

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం

**నెల్లూరు, జనవరి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవ



హారంలో ఏ34 విజయభాస్కర్ రెడ్డి బెయిల్ కోసం పెట్టుకున్న పిటిషన్‌ను నెల్లూరులోని ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. శుక్రవారం ఆయన బెయిల్ పిటిషన్‌పై కోర్టులో తీవ్ర వాదో పవాదాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ జయశేఖర్ వాదిస్తూ.. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో విజయభాస్కర్ అనుసరించిన తీరును కోర్టు దృష్టికి తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన

2లో

## పరిష్కారం దిశగా ఏపీ, తెలంగాణ నీటి వివాదాలు..!

### చంద్రబాబు, రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..



**జనవరి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల వ్యవహారంలో నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఇరు రాష్ట్రాల నేతలు ఈ అంశంలో తమ ప్రత్యర్థి పార్టీలతో పాటు పొరుగు రాష్ట్రంపై విమర్శలు గుప్పించడం సర్వసాధారణంగా మారింది. కృష్ణా జలాలు తెలంగాణకు రాసివ్వడానికి చంద్రబాబు ఎవరని ప్రశ్నించారు వైసీపీ నేత, మాజీమంత్రి పేర్ని నాని, పొరుగు రాష్ట్రాలతో గొడవలొద్దంటున్న చంద్రబాబు.. జగన్ ఐదేళ్లలో ఎవరితోనైనా గొడవపెట్టుకున్నారా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్‌కు నదీ జలాలపై చిత్తశుద్ధి లేదన్న తెలంగాణ మంత్రి ఉత్తమ్. తెలంగాణ హక్కుల విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. నీటి హక్కులో ఒక చుక్క వాటా

2లో

## ప్రభుత్వాల కొనసాగింపుతోనే రాష్ట్రాభివృద్ధి..

చూపుతున్నాయని, ప్రభుత్వ కొనసాగింపు ఆవశ్యకతను ప్రజలు గుర్తించాలని కోరారు. 'ప్రభుత్వ పాలసీలను ప్రజల్లోకి తీసుకెళ్లడమేకాక, 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం. దీని ద్వారా 36 శాఖలకు చెందిన వెయ్యి రకాల సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. వాట్సాప్ గవర్ననెన్స్ జాతీయస్థాయిలో ఫ్లాట్‌ఫాం ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం చేస్తుంది' అని పేర్కొన్నారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులకు ఫిబ్రవరిలో శ్రీకారం చుడతామన్నారు. లోకేశ్ ఇంకా ఏమన్నారంటే.నైపుణ్యం పోర్టల్ ద్వారా..

మార్చిలో ఇండియా ఏఐ కాన్ఫరెన్సుకు ఏపీ ఆతి థ్యం ఇస్తోంది. నైపుణ్యం పోర్టల్ ద్వారా మాక్ ఇంటర్వ్యూలు సైతం నిర్వహిస్తాం. భారత్‌లో ల్యాండ్ రికార్డుల నిర్వహణ అతిపెద్ద సవాల్. దీనికి ఏపీ కూడా మినహాయింపు కాదు. ఇప్పుడు మేం ఏఐ వినియోగం ద్వారా ల్యాండ్ రికార్డులన్నీ బ్లాక్ చైన్ మీదకు తీసుకొస్తున్నాం. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి బడా కంపెనీలు రాష్ట్రానికి క్యూ కట్టడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది నిరూపితమైన నాయకత్వం. సీఎం చంద్రబాబుకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. రెండోది.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. మూడోది.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. ప్రస్తుతం ఏపీలో నమో(నాయుడు, మోదీ) నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం జెట్ స్పీడ్‌తో పనిచేస్తోంది. పైమూడు కారణాలతో ఏపీ పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోంది.

## నా మాటలు మెత్తగానే ఉంటాయి.. చేతలు మాత్రం గట్టిగా.. ఏరిపారేస్తా.. పవన్ కళ్యాణ్

కూడా పెద్ద వార్త చేశారని.. అది కూడా తన బాధ్యత అన్నారని పవన్ కళ్యాణ్ విమర్శించారు. పులివెందులలో ఏం జరిగినా వార్త అవదని.. పిఠాపురంలో స్కూలు పిల్లలు కొట్టుకుంటే కూడా పెద్ద వార్త చేస్తున్నారని అన్నారు. చిన్న పిల్లల తగాదాలోకి కులాలను లాగి పెద్ద గొడవలా మార్చేందుకు ప్రయత్నించారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. పిఠాపురంలో తగాదాలు పెట్టి గొడవలు చేద్దామని ప్రయత్నిస్తే.. ఇక్కడే కూర్చుని ఏరివేస్తానంటూ పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. తన మాటలు మెత్తగానే ఉంటాయని.. కానీ చేతలు చాలా గట్టిగా ఉంటాయని, వ్యక్తిగతంగా తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. శాంతి భద్రతల పర్యవేక్షణ విషయంలో పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. మరోవైపు కూటమి పార్టీల మధ్య పొత్తును బలహీనం చేసేందుకు ప్రయత్నం చేయవద్దని పవన్ కళ్యాణ్ సూచించారు. చంద్రబాబు అనుభవం, నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు.

## 28 నుంచి బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ

శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పిస్తారు. కాగా, బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న రీత్యా 13వ ప్రీ–బడ్జెట్ సంప్రదింపులను నిర్మలా సీతారామన్ నిర్వహించినట్టు ఆర్థిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, సంబంధిత శాఖలకు చెందిన సీనియర్ అధికారులు, చీఫ్ ఎకనామిక్ అడ్వయిజర్ డాక్టర్ వి.అనంత నాగేశ్వరన్ హాజరయ్యారు. ఆర్థిక విధానాల పటిష్టత, సమ్మిళత అభివృద్ధి, మహిళా సాధికారత, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్స్ తదతర అంశాలపై సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది.

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం

సంచలన విషయాలు కోర్టుకు వెల్లడించారు.

టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తున్న కంపెనీల పనితీరు బాగా లేకపోయినా వారికి అనుకూలంగా ఆయన నివేదిక ఇచ్చారని తెలిపారు. కంపెనీల పని తీరు బాగుందని.. నెయ్యి నాణ్యంగా ఉందంటూ సర్టిఫికెట్ జారీ చేశారని చెప్పారు. ఆ క్రమంలో 2023లో భోలే బాబా కంపెనీ నుండి రూ.75 లక్షలు, ప్రీమియర్ కంపెనీ నుంచి రూ.8 లక్షలు లంచంగా విజయభాస్కర్ రెడ్డి పొందారని కోర్టుకు ఏపీపీ సోదాహరణగా వివరించారు.

ఇక అల్ఫా డైరీ కంపెనీ నుంచి ఎనిమిది గ్రాముల బంగారాన్ని లంచంగా తీసుకున్నారని చెప్పారు. ఆ యా కంపెనీలకు అనుకూలంగా నివేదిక ఇవ్వడం వల్ల గత ప్రభుత్వ హయాంలో అంటే.. 2019 – 2024 మధ్య టీటీడీకి రూ.118 కోట్ల నష్టం వాటిల్లిందని కోర్టుకు విన్నవించారు. ఇక సిట్ విచారణలో తాను లంచం తీసుకున్నట్లు ఆయన అంగీకరించారన్నారు.

ఈ నగదు మొత్తాన్ని హవాలా రూపంలో విజయభాస్కర్ రెడ్డి తీసుకున్నట్లు తన విచారణలో సిట్ గుర్తించింది. అయితే విజయ భాస్కర్ రెడ్డి నుంచి రూ.34 లక్షలు నగదును సిట్ అధికారులు స్వాధీనం చేసుకుని.. సీజ్ చేశారు. ఈ వివరాలన్నీ ఏసీబీ కోర్టు దృష్టికి ఏపీపీ తీసుకు వెళ్లడంలో.. విజయభాస్కర్ రెడ్డి బెయిల్‌ను న్యాయమూర్తి నిరాకరించారు.

## పరిష్కారం దిశగా ఏపీ, తెలంగాణ నీటి వివాదాలు..! చంద్రబాబు, రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

వదలబోమన్నారు. చర్చలకు సిద్ధం: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి..

అయితే జలవివాదాల అంశంలో తెలుగు రాష్ట్రాల సీఎంల వైఖరి మారుతోంది. చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకునేందుకు సిద్ధమనే విధంగా ఇరువురు సీఎంలు సంకేతాలు ఇస్తున్నారు. పక్క రాష్ట్రాలతో నీళ్ల పంచాయితీ అవసరం లేదని.. నీళ్ల విషయంలో రాజకీయాలు చేయొద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అంశంలో పొరుగు రాష్ట్రాలతో చర్చలకు సిద్ధమంటూ సీఎం ప్రకటించారు.

గొడవలు కాదు.. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్న ఏపీ సీఎం చంద్రబాబు

మరోవైపు పోలవరం నుంచి నల్లమలసాగర్‌కు నీళ్లు తీసుకెళతామని మరోసారి స్పష్టం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు.. గొడవలతో ఎవరికీ ప్రయోజనం ఉండదని తెలిపారు. తనకు గొడవలు ముఖ్యం కాదని.. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు.

చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం అంటున్న సీఎంలు

మిగతా నేతల మాటలు ఎలా ఉన్నా.. ఏపీ, తెలంగాణ సీఎంలు నదీ జలాల అంశంలో గొడవలు లేకుండా చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని ఆకాంక్షంచడం చర్చనీయాంశంగా మారుతోంది. దీంతో రాబోయే రోజుల్లో ఈ దిశగా అడుగులు పడే అవకాశాలు ఉండొచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి.

# ఒక్కరోజులో రికార్డ్ సృష్టించిన మంత్రి రవికుమార్!

**-అందరి సహకారంతో రోల్ మోడల్ గా అద్దంకి నియోజకవర్గం**

**-ఒక్క రోజులోనే రూ.17 కోట్లలతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**-బల్లికురవలో జెడ్పీ విద్యార్థులకు 248 సైకిళ్ల పంపిణీ**

**-అద్దంకి పర్యటనలో మంత్రులు గొట్టిపాటి, బీసీ జనార్ధన్ రెడ్డి**



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర మంత్రులందరి సహకారంతో అద్దంకి నియోజకవర్గాన్ని అన్నీ విధాలా అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలంలో సహచర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తో కలిసి మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. సుమారు రూ.17 కోట్ల విలులైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలను, శంకుస్థాపనలు ఇరువురు మంత్రులు చేశారు. ముందుగా రూ.4 కోట్లతో నిర్మించనున్న సంతమాగులూరు – అద్దంకి రోడ్డుకు మంత్రులు భూమి పూజ చేశారు. అనంతరం రూ.2 కోట్లతో ఏబీసీ కాలువపై నిర్మించిన హై లెవల్ కెనాల్ ను మంత్రులు ప్రారంభించారు. రూ.50 లక్షలతో నిర్మించిన గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా ప్రజలకు అంకితం చేశారు. ఆ తరువాత రూ.1.64 కోట్లతో నిర్మించిన కస్తూర్బా బాలికల వసతి గృహాలను ఇరువురు మంత్రులు ప్రారంభించారు. కొత్తపాలెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ. 8.80 కోట్లతో నిర్మించబోయే పెదజాగర్లమూడి – పూరిమెట్ల రోడ్డుకు కూడా మంత్రులు శంకుస్థాపన చేశారు.

**అద్దంకిలో విద్యార్థులకు 6,500 సైకిళ్ల పంపిణీ...**

బల్లికురవ జిల్లా పరిషత్ పాఠశాలలో 248 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి, బీసీ జనార్ధన్ రెడ్డిలు ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు అద్దంకి నియోజకవర్గంలో సుమారు 6,500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దాతల సహాయంతో, సీఎస్ఆర్ నిధుల ద్వారా సైకిళ్లను ఉచితంగా అందజేసినట్లు వెల్లడించారు. రవాణా సౌలభ్యం లేకపోవడం వలన ఎవరూ పాఠశాలలకు దూరం కాకూడదనే ఏకైక ఉద్దేశంతోనే విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బల్లికురవలో శుక్రవారం ఇచ్చిన సైకిళ్లను తన వంతు సహాయంగా తన సొంత కంపెనీ నిధుల నుంచి సమకూర్చినట్లు ఆయన తెలిపారు. గతంలో విద్యా సంవత్సరం సగం పూర్తియిన తరువాత మాత్రమే విద్యార్థులకు పుస్తకాలు అందేవని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పుస్తకాలతో పాటు రెండు జతల బట్టలు, షూ, బెల్ట్ అందించామన్నారు. మంత్రి లోకేష్ ప్రవేశ పెట్టిన సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేశామని ఆయన తెలిపారు.

**మంత్రులందరి అండదండలు....**

అందరి మంత్రుల అండదండలతో కోట్లాది రూపాయిల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ ద్వారా అద్దంకి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రూ.40 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. అర్బన్ పరిధిలోని రోడ్ల కోసం మంత్రి నారాయణ నిధులు మంజూరు చేశారన్నారు. అదే విధంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ 11 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ.10 కోట్లు నిధులు ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అద్దంకి పరిధిలోని సుమారు 2000 మంది బాధితులు లబ్ధి పొందారని చెప్పారు. అద్దంకి నియోజవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుతో పాటు సహచర మంత్రులందరికీ ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**కిషోర్ గ్రానైట్స్ ఎండి హర్షవర్ధన్ ను అభినందించిన మంత్రి జనార్ధన్ రెడ్డి**

బల్లికురవ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పాటు లభించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతను గుర్తించి 248 సైకిళ్లను పంపిణీ చేయడానికి ముందుకొచ్చిన కిషోర్ గ్రానైట్స్ ఎండి హర్షవర్ధన్‌ను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ లోకేష్ విశేష శ్రద్ధ చూపుతున్నారని, ప్రతి స్కూలును అభివృద్ధి చేసి ప్రతి విద్యార్థిని గ్లోబల్ స్టూడెంట్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గతంలో వైసీపీ నాడు–నేడు కార్యక్రమం పేరుతో ప్రారంభించి మధ్యలో వదిలేసిన పనులను నేడు కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన స్కూలు కిట్లు అందించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే దృఢ సంకల్పంతో లోకేష్ పని చేస్తున్నారని, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావడానికి ఆయన చేస్తున్న కృషి ఫలితాలు ఇస్తుందని అన్నారు. నేటితరం విద్యార్థులు మొబైల్‌కు దూరంగా ఉండి కష్టపడి చదువుకుంటే తప్పకుండా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## జబర్దస్త్ నటుడు శాంతి కుమార్ ని కలిసిన జర్నలిస్టులు.!!



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 9 రిపోర్టర్ సి. రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు గ్రామం శ్రీ సరస్వతీ హై స్కూల్ దగ్గర మన ఊరి మన పాట సయ్యట కార్యక్రమం కు ముఖ్య అతిథిగా జబర్దస్త్ నటుడు శాంతి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జబర్దస్త్ నటుడు మాట్లాడుతూ ప్రజలకు వారధిగా నడిచే జర్నలిస్టులు బాధ్యతతో ముందుకు సాగాలని సమాజంలో మరుగున పడ్డ సమస్యలను వివిధ అంశాలను వెలికి తీయడంలో జర్నలిస్టులు తమదైన శైలిలో ముందుకు సాగడం అభినందనీయమని అన్నారు.సోషల్ మీడియా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో నేటితరం జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా ఉండటంతో పాటు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము ని మరియు జబర్దస్త్ నటుడు అభినందించారు. అనంతరం మన ఊరు మన పాట సయ్యట కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విజేతలకు నటుడు శాంతి కుమార్ బహుమతులను అందజేశారు.



**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి రూరల్ మండలం కొత్తగండ్లూరు కాలనీ నందుషైక్ వారి హాకిఖ వేడుకకు హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించిన శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మనారాయణ గారుఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వదేశీ టూరిజాన్ని ప్రోత్సహించండి



**విశాఖపట్నం, జనవరి 9:** స్వదేశీ టూరిజాన్ని ప్రోత్సహి ంచాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. పోర్టులు, షిప్పింగ్, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఎంజీఎం పార్కు మైదానంలో నిర్వహిస్తున్న లైట్‌హౌస్ ఫెస్టివల్‌ను శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, దేశంలో అనేక అద్భుతమైన నగరాలు, సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలు ఉన్నాయని, వాటిని ఆస్వాదించాలని కోరారు. అమెరికాకు వైట్ హౌస్ ఉంటే, మనకు 200కుపైగా లైట్‌హౌస్‌లు ఉన్నాయని చెప్పారు. అతిథిగా హాజరైన కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ గడిచిన 11 ఏళ్లలో లైట్‌హౌస్ టూరిజం 500 శాతం అభివృద్ధి చెందిందని తెలిపారు. దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర మంత్రి వెల్లడించారు. సాగరమాల పథకంలో భాగంగా ఏపీలో 110 ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు రూ.1.14 లక్షల కోట్లు వెచ్చించనున్నట్టు తెలిపారు

## రామాపురంలో నిత్యవసర సరుకుల పంపిణీ





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పేద వృద్ధులకు అండగా 'యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ' మానవ సేవయే మాధవ సేవగా భావించి నాగేంద్రుడు మాస్టర్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. పల్నాడు జిల్లా, బొల్లాపల్లి మండలం, రామాపురం గ్రామంలోని నిరుపేద మైనార్టీ వృద్ధులకు బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణి చేయుటకు ప్రముఖ సామాజిక కార్యకర్త, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు మాస్టర్ వారి అమ్మ –నాన్న జ్ఞాపకార్ధం పూర్తి స్థాయిలో సహకారం అందించారు. కార్యక్రమం లో భాగంగా నాగేంద్రుడు మాస్టర్ మాట్లాడుతూ
"గ్రామీణ ప్రాంతాల్లోని పేదవారికి సాయం చేయడం ఎంతో తృప్తినిస్తుంది. యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ చేస్తున్న ఇటువంటి మంచి పనుల్లో భాగస్వామిని కావడం సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఇతరులకు సాయం చేయాలి." అని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు సహాయం అందించిన మాస్టారికి దృశ్యాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలియజేసారు. కార్యక్రమానికి ఫౌండేషన్ అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ రాజ్, ఉపాధ్యక్షులు గుమ్మడి మనోహర్ బాబు, జాయింట్ సెక్రటరీ పెనుమాల వెంకట్రావు, రామాపురం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## మాచర్లలో రాగి వైరు దొంగల ఆటకట్టు.. ఏడుగురు కటకటాల్లోకి



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.పులిమెల మాణిక్యం.**పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణ పరిధిలో పొలాల్లోని ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేస్తూ రాగి వైరు దొంగలిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.ఈ కేసులో ఆరుగురు దొంగలతోపాటు వైరు కొనుగోలు చేస్తున్న వ్యక్తిని కలిపి మొత్తం ఏడుగురిని అరెస్టు చేశారు.వారి నుంచి 105 కేజీల రాగి వైరును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెంకటరమణ తెలిపారు. నిందుతులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

# 35 గొర్రెలు అపహరణ

## పోలీసులను ఆశ్రయించిన కాపరి



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 9 రిపోర్టర్ సి రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, గ్రామానికి చెందిన 35 గొర్రెలను అపహరించారు. ఈ సందర్భంగా బాధితుడు నెటికల్ రామంజి మాట్లాడుతూ రాత్రి ఒకటిన్నర గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి 35 గొర్రెలను అపహరించినట్లు వాటి విలువ సుమారు 500000 వరకు నష్టపోయినట్టు తెలియజేశాడు. ఈ విషయంపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలియజేశారు.

## షరీఫ్ సేవలు అభినందనీయం!



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** ఒంగోలు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన షేక్ షరీఫ్ కు శుక్రవారం తెలుగు యువత ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా షరీఫ్ కు తెలుగు యువత శాలువాతో ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా దొడ్డ సురేష్ రెడ్డి మాట్లాడుతూ షరీఫ్ టిడిపికి అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. ఆయన తమకు రాజకీయంగా సలహాలు, సూచనలు ఇస్తూ ముందుండి నడిపిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పట్టణ అధ్యక్షులు అచ్చాల రవి, పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాధాస్ గీతం హైస్కూల్ నందు అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు!



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మేదరమెట్ల లోని రాధాస్ గీతం హైస్కూల్ నందు శుక్రవారం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రాంగణాన్ని పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా అలంకరించారు. గుడిసెలు, నులక మంచం, మట్టి కుండలు, గంపలు జాడీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పచ్చని పంటలు, పశువుల పాక, ఎద్దుల బొమ్మలు సందర్శకులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు అందరిని అబ్బురపరిచాయి. తమ పాఠశాల నందు విద్యార్థులకు విద్యుత్ తో పాటు సంస్కృతికి ప్రాధాన్యతను ఇస్తామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## మానవసేవే మాధవసేవ లక్ష్యంగా ఎన్నారై భాను ప్రకాష్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి పెదకూరపాడు :** మానవసేవే మాధవ సేవ లక్ష్యంగా ప్రముఖ ఎన్నారై టిడిపి సమన్వయకర్త మాగులూరి భాను ప్రకాష్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు శుక్రవారం సత్తనపల్లి మండలం ఫణిదం ప్రభుత్వ వైద్యశాలలో మరియు పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు




పెదకూరపాడు గ్రామాలలోని ప్రభుత్వ వైద్యశాలలో వివిధ పరీక్షల నిమిత్తం హాజరయ్యే గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆహారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కన్నెగండ్ల గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు100 గ్రామాలు





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** 33వ రోజు పెదకూరపాడు మండలం కన్నెగండ్ల గ్రామంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యేరెవెన్యూ అధికారులు ఆన్లైన్ సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే.
కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్న ఎమ్మెల్యే.
కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు ప్రజలకు తెలిసేలా అధికారులు చూడాలన్న ఎమ్మెల్యే.
గ్రామ స్థాయి నుండి ప్రజల సమస్యల పరిష్కారం,గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ పర్యటన కార్యక్రమం కొనసాగుతుందన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో ఎమ్మార్వో ఎన్ ధనలక్ష్మి, , మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, మద్దినేని గంగాధర్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్, మక్కెనసాగర్, సర్పంచ్ రామయ్య, కోరంపల్లి నరేంద్ర, కోరంపల్లి వెంకటరావు, మోదుగుల చంద్రశేఖర్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం పరిధిలోని ధర్మవరంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోనే శ్రీ చిరుమామిళ్ల సుబ్రహ్మణ్యేశ్వర గురుస్వామి 144వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు.ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం గురజాల డిఎస్పి జగదీష్ తో కలిసి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల మధుబాబు,దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ బోర్డు సభ్యత్వానికి జంగా కృష్ణమూర్తి రాజీనామా



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 09,** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యత్వం నుంచి వైదొలుగుతూ జంగా కృష్ణమూర్తి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే తన రాజీనామా లేఖను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పంపించారు. గత కొన్నిరోజులుగా తనపై వస్తున్న ఆరోపణలు.. మీడియాల్లో వస్తున్న కథనాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో జంగా కృష్ణమూర్తి వెల్లడించారు. గత 2 రోజులుగా కొన్ని పత్రికల్లో వస్తున్న కథనాలు పూర్తిగా అవాస్తవాలు అని.. అవి చూసి తాను తీవ్ర మనోవేదనకు గురైనట్లు ఆ లేఖలో జంగా కృష్ణమూర్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సదరు పత్రికలు కనీసం తనను సంప్రదించకుండానే ఏకపక్షంగా వార్తలు రాయడం బాధాకరమని జంగా కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆ పత్రిక తన వ్యక్తిత్వ హననానికి పాల్పడిందని తీవ్రంగా విమర్శించారు. పవిత్రమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని అపవిత్ర పనులకు పాల్పడుతున్నానని.. తనపై అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గతంలో తనకు కేటాయించిన బాలాజీ నగర్ ప్లాట్ నంబర్ 2 (ప్రస్తుతం ఖాళీగా ఉంది)ను రీ అలాట్మెంట్ చేయవలసిందిగా సీఎం చంద్రబాబును కోరినట్లు జంగా కృష్ణమూర్తి స్పష్టం చేశారు. దాన్ని ముఖ్యమంత్రి టీటీడీ బోర్డు నిర్ణయానికి పంపించగా.. ఆ తర్వాత బోర్డు తీర్మానం చేసి తిరిగి ప్రభుత్వానికి పంపిందని వివరించారు. ప్రభుత్వ నిర్ణయంపై విచారం ఇక నిన్న (గురువారం) జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో వాస్తవాలు తెలుసుకోకుండానే టీటీడీ బోర్డు నిర్ణయాన్ని రద్దు చేస్తామని సీఎం ప్రకటించడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. తనకు శ్రీవారి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూనే.. ప్రస్తుత పరిస్థితుల్లో టీటీడీ బోర్డు సభ్యుడి పదవిలో ఉ ఒడలేనని.. అందులో నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ స్వామి వారికి సేవ చేసుకునే అవకాశాన్ని కోల్పోతున్నందుకు ఆ భగవంతుని క్షమించమని కోరుకుంటున్నానంటూ జంగా కృష్ణమూర్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# వరుస సెలవుల వేళ ప్రయాణ జాతర..
# రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో పెరగనున్న రద్దీ!



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 09,** రేపటి నుండి పాఠశాలలు, కార్యాలయాలకు వరుసగా సెలవులు రావడంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణాల సందడి మొదలైంది. నగరం నుండి సొంత ఊళ్లకు వెళ్లే వారి సంఖ్య ఒక్కసారిగా పెరగడంతో ప్రధాన రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. పండుగ పూట తమ ఆత్మీయులతో గడపాలని ప్రతి ఒక్కరూ ఉత్సాహం చూపిస్తుండటంతో, రవాణా వ్యవస్థపై భారీగా ఒత్తిడి పడుతోంది. ఈ క్రమంలో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికతో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ భారీ రద్దీని ఆసరాగా చేసుకుని దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులు తమ సామాగ్రి విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా నగదు, బంగారు ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులను బ్యాగుల్లో భద్రంగా ఉంచుకోవాలి. అపరిచితులు ఇచ్చే ఆహార పదార్థాలను తీసుకోకూడదని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం అందించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. సెల్ ఫోన్లు, పర్సుల విషయంలో కూడా నిరంతరం నిఘా ఉంచడం ఎంతో అవసరం. చిన్న పిల్లలతో ప్రయాణించే వారు మరింత ఓపికతో, జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. స్టేషన్లలో లేదా బస్సు ఎక్కే సమయంలో విపరీతమైన తోపులాటలు జరిగే ప్రమాదం ఉంది కాబట్టి, పిల్లల చేతులు వదలకుండా చూసుకోవాలి. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో పిల్లల జేబుల్లో తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు ఉన్న చీటీలను ఉంచడం మంచిది. తోపులాటల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఏమరపాటుగా ఉ ఒడకుండా పరిసరాలను గమనిస్తూ అడుగులు వేయాలి. వాహనాలు ఎక్కే క్రమంలో తొందరపడి కదులుతున్న బస్సులను లేదా రైళ్లను ఎక్కే ప్రయత్నం చేయకండి. సీట్ల కోసం పోటీ పడకుండా, క్రమశిక్షణతో ప్రయాణించి మీ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకోవాలని రవాణా శాఖ కోరుతోంది. ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమిస్తూ, ప్రశాంతంగా ప్రయాణించి ఈ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తున్నాం. అందరికీ సురక్షితమైన ప్రయాణం మరియు పండుగ శుభాకాంక్షలు!

# డొంక రోడ్డు సమస్యను పరిష్కరిస్తా ఎమ్మెల్యే భాష్యం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** గ్రామంలోని పొలాలకు వెళ్లేందుకు ఉన్నా డొంక రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరిన మహిళల సమస్య పరిష్కారానికి ఆదేశించిన ఎమ్మెల్యే

గ్రామంలోని ప్రజలు పంటపొలాలకు వెళ్లేందుకు ఉన్నా డొంకరొడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. 33వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని పెదకూరపాడు మండలం కన్నెగండ్లలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. రాజ ముద్రతో రైతులకు కొత్తగా మంజూరైన పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పెదకూరపాడు మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య,75 తాళ్లూరు పి ఎ సి ఎస్ చైర్మన్ ఏటుకూరి రత్నకుమార్ కుమార్,ఎమ్మార్వో ఎన్. ధనలక్ష్మి .,ఎంపిడిఓ సాయి లీల,మండల,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అరాచక పాలనకు చెక్... రైతులకు రాజముద్రతో న్యాయం!

- పబ్లిసిటీకి ప్రజాధనం దుర్వినియోగం చేసిన వైసీపీ
- ఇచ్చిన మాట ప్రకారం రాజముద్రతో పాస్ పుస్తకాలు
- కూటమి ప్రభుత్వంలో పారదర్శక భూ పాలన
- రైతుల సంక్షమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి
- పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి



**యద్దనపూడి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్**

జగన్ హయాంలో సాగిన అరాచక, రాక్షస పాలనకు ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, రైతుల ఆస్తుల హక్కులను సైతం తనవేనన్నట్టు జగన్ వ్యవహరించారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. యద్దనపూడి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. పాస్ పుస్తకాలపై కూడా తన ఫోటోలు వేయించుకొని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.

**రాజముద్రతో పాస్ పుస్తకాలు -- అక్రమాలకు చెక్**

వైసీపీ హయాంలో భూ రికార్డులు చిందరవందరయ్యాయని, ఇష్టానుసారంగా రీసర్వేలు చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఎమ్మెల్యే ఏలూరి ఆరోపించారు. పేదల భూములను కబ్జా చేసే స్థాయికి వైసీపీ పాలన దిగజారిందన్నారు. ఈ పరిస్థితులకు ముగింపు పలుకుతూ, కూటమి ప్రభుత్వం ఇస్తున్న పాస్ పుస్తకాలపై కేవలం ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భూ వివరాలను సులభంగా తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి, రికార్డుల తారుమారుకు ఆస్కారం లేకుండా చేశామన్నారు.

**రైతుల సంక్షమమే లక్ష్యం...**

రైతుల ఆర్థిక భద్రత కోసం 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని, అలాగే వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలకు సబ్సిడీలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవిన్యూ క్లినిక్‌లు నిర్వహిస్తూ రైతుల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు.

**ప్రజల నుంచి అర్జీలు -- అధికారులతో సమీక్ష**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం రెవిన్యూ, ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, భూ సమస్యలు, రైతుల అర్జీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

చంద్రబాబు నాయకత్వంలో ప్రజాపాలన..

సీఎం నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తూ, భూ అక్రమాలకు పూర్తిస్థాయిలో చెక్ పెడుతున్నామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు,తాసిల్దార్ రవి కుమార్, డిప్యూటీ తాసిల్దార్ విష్ణు, సర్పంచ్ రేణుకా బాలకోటయ్య, జెడ్పీటీసీ లక్ష్మనారాయణమ్మ,నాయకులు నల్లపునేని రంగయ్య, రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, తారక రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూప్ చాట్స్ ఇక మరింత మెరుగు.. అద్భుతమైన కొత్త ఫీచర్స్



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 09,** ఇంటర్నెట్ డెస్క్: వాట్సాప్ గ్రూప్ చాట్ ఎంత ఉపయోగకరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వివిధ రకాల కార్యక్రమాల ప్లానింగ్అబశ్రీశ్రీపై చర్చించుకుని అమలు పరిచేందుకు ఇది అద్భుతమైన వేదిక. అయితే, గ్రూప్ చాట్స్‌లో యూజర్లను చికాకు పెట్టే పలు సమస్యలకు చెక్ పెట్టేలా వాట్సాప్ కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టింది. మరి అవేంటో ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం ఈసారి వాట్సాప్ విడుదల చేసిన అప్‌డేట్స్‌లో మెంబర్ ట్యాగ్స్ (వీవఎవతీ ఖుస్త్రం) ఫీచర్ అతి పెద్దదని చెప్పకతప్పదు. ఈ ఫీచర్ ద్వారా యూజర్లు వివిధ గ్రూప్ చాట్స్‌లో తమ పేర్లకు ప్రత్యేక లేబుల్స్‌ను సెట్ చేసుకోవచ్చు. ఉ దాహరణకు రెసిడెంట్ అసోసియేషన్‌కు మీరు సెక్రెటరీ అయితే అసోసియేషన్‌కు సంబంధించిన గ్రూప్ చాట్‌లో మీ పేరుకు లేబుల్‌ను సెక్రెటరీగా సెట్ చేసుకోవచ్చు. దీంతో, మీరు చాట్ గ్రూప్‌లో సెక్రెటరీగా కనిపిస్తారు. అంతేకాకుండా, ఈ లేబుల్ సంబంధిత వాట్సాప్ గ్రూప్‌కే పరిమితం. అంటే.. మరో గ్రూప్‌లో ఈ లేబుల్ కనిపించదు. కావాలనుకుంటే మీరు రెండో గ్రూప్‌లో మీకు కావాల్సిన మరో లేబుల్‌ను సెట్ చేసుకోవచ్చు. త్వరలో ఈ ఫీచర్ ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తుందని వాట్సాప్ ఓ ప్రకటనలో తెలిపింది. ఇక గ్రూప్ చాటింగ్‌లో యూజర్లు మరింత మెరుగ్గా తమ భావాలను వ్యక్తీకరించేందుకు టెక్ట్స్ స్టిక్కర్ ఫీచర్‌ను కూడా ప్రవేశపెట్టామని వాట్సాప్ తెలిపింది. ఈ ఫీచర్ ద్వారా యూజర్లు తాము రాయాలనుకున్న పదాలను స్టిక్కర్లుగా మార్చుకోవచ్చు. ఇందుకోసం స్టిక్కర్ సెర్చ్ బార్‌లో ఆ పదాన్ని టైప్ చేసి సెర్చ్ చేస్తే కావాల్సిన స్టిక్కర్ ప్రత్యక్షమవుతుంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road. Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.